అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం

జగనన్న ప్రభుత్వం: మంత్రి ఆర్కే రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతం లోని కులమతాలకు, పార్టీలకు అతీ తంగా అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలను అం దిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్సీపీనే అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి ఆర్కే రోజా అన్నారు సాయంత్రం పుత్తూరు మున్సిపాలిటీలోని 7వ వార్డు దాసరిగుంట సచివాలయ పరిధిలో ఉన్న ఓత్తవాడవీధిలో గడప పడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అంది స్తున్న సం క్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం నెరవేర్చి నట్లు చెప్పారు. నేడు అవినీతికి తావులే కుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటి గుమ్మం వద్దకే వస్తున్నాయని చెప్పారు అవ్వా పెన్షన్ అందిందా అక్కా చేయూత అందిందా అమ్మఒడి చదువు పథకం అందుతోందా అంటూ ఆరా తీశారు అందరూ అన్నీ అందుతున్నాయని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సం క్షేమ పథకాల ద్వారా లక్షల్లో లబ్ధి చేకూరుతోందని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం ద్వారా ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల ప్రత్యేక నిధులు అందుతున్నాయని తెలి పారు. ఈ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల సమ యంలో పలు హామీలు గుప్పించే చంద్రబాబునా యుడు, తర్వాత ప్రజలను మోసం చేయ డం ఆయన నైజమన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికా భివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, ఇందుకు ప్రజలంతా ఆశీ ర్వదించాలని కోరారు కార్యక్రమంలో మంత్రి రోజా భర్త మరియు రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్కె.సెల్వమని సోదరుడు రామ్ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కెవిఎన్ఎడ్డి, చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్ జయప్రకాష్, కౌన్సిలర్లు ఏకాంబరం, నర సింహులు పవన్కుమార్ జాన్ కెనడీ గుణ షకీలా మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మాహీన్ నాయకులు జయచంద్ర తిరునావక్కరుసు ప్రసాద్ గోపి చక్రి తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్లో అత్యధిక ఆర్డర్లు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ప్రముఖ ఆన్లైన్ షాపింగ్ సంస్థ అమెజాన్. ఇన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2023లో భాగంగా 48 గంటల్లో అత్యధిక ఆర్డర్‌లు, లావాదేవీలు, నమోదు చేసుకుందని ఆ సంస్థ ఎక్స్‌పీరియన్స్ మార్కెటింగ్ డైరెక్టర్, కిషోర్ తోట అన్నారు. దసరా ఆఫర్ల సందర్భంగా ఆయన విలేక రులతో మాట్లాడుతూ అమెజాన్ ప్రైమ్ సభ్యులు గడిచిన 24 గంటల్లో సగటు రోజువారీ కొనుగోలు కంటే 18 రెట్లు ఎక్కువ షాపింగ్ చేసారన్నారు. పండుగ సీజన్‌కు ఇది అత్యుత్తమ ప్రారంభంగా నిలిచింది. తొలి 48 గంటల్లోనే 35% కంటే ఎక్కువ చిన్న మధ్యతరహా వ్యాపారాలు అమ్మకాలను సాధించగలిగారు . దాదాపు 80% మంది కి పైగా కస్టమర్‌లు నాన్-మెట్రోల నుండి ఈ విక్రయాలో పాల్గొనడం అభినం దనీయమన్నారు. ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ మొదటి గంటలో సెకనుకు 75o స్మార్ట్‌ఫోన్‌లు విక్రయించినట్లు తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, ఫ్యాషన్, బ్యూటీ, గృహాలంకరణ, ఉపకరణాలు, ఫర్నిచర్, కిరాణా వంటి వర్గాలలో 5,000 కంటే ఎక్కువ కొత్త ఆవిష్కరణలకు యాక్సెస్ పొందారు. విశాఖపట్నం నుండి, కస్టమర్లు ప్రధానంగా వస్త్రాలు, స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్స్,కిరాణా సామాగ్రి, లెదర్ ఉత్పత్తులు వంటి అగ్ర ఉత్పత్తి వర్గాల నుండి కొనుగోలు చేశారు. వినియోగదారులకు వేగంగా మరింత విశ్వసనీయమైన డెలివరీలను అందించడానికి అమెజాన్ ఇండియా తమ కార్యకలాపాల నెట్‌వర్క్‌లో 1,00000 కంటే ఎక్కువ ఉద్యోగ అవకాశాలను సృష్టించిందని తెలిపారు. ఈ అవకాశాలలో భారతదేశం అంతటా ముంబై, ఢిల్లీ, పూణే, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, చెన్నై వంటి నగరాల్లో ప్రత్యక్ష పరోక్ష ఉద్యోగాలు ఉన్నాయి. అమెజాన్ ఇండియా ఇప్పటికే ఈ కొత్త ఉద్యోగులలో ఎక్కువ మందిని ఇప్పటికే ఉన్న నెట్‌వర్క్‌లోకి చేర్చింది, అక్కడ వారు కస్టమర్ ఆర్డర్‌లను సురక్షితంగా సమర్థవంతంగా అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అమెజాన్ నిర్వహిస్తున్న ఫెస్టివల్ ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించండి: ఆరి

విశాలాంధ్ర - వెంకటగిరి : గత గత కొన్ని నెలలుగా మేము పడుతున్న పారిశుద్ధ్య సంబంధిత సమస్యకు పరిష్కారం చూపడం లేదు ఈరోజు అనగా మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు .చొరవతో మా వార్డులోని కొన్ని ప్రాంతాలైన బొగ్గుల మెట్ట నరసింహారావు వీధి ధర్మపురం నందు ఉన్న మురికి కాలువలను శుభ్రపరచడం జరిగినది. మా వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీ పెంచల నరసయ్య నెల నుంచి పారిశుద్ధ్య సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన కనీసం వార్డులో పారిశుద్ధతపై అవగాహన లేకపోవడం వలన నిర్లక్ష్య ధోరణిలో వార్డులోని పారిశుద్ధ్య సమస్యల గురించి ప్రజలు అడిగినప్పుడు ఎలాంటి స్పందన లేకుండా ప్రవర్తించడం వలన ఎక్కడ మురికి కాలువలు అక్కడ పూర్తిగా స్తంభించి ఇళ్లల్లోనికి మురికి నీరు రావడం ఎక్కువ అవ్వడంతో ఈరోజు సాయంత్రం ఇన్స్పెక్టర్ రామారావు బొగ్గులమెట్టలోని ఒక కాలువను నరసింహారావు వీధిలోని ఏఈ బాబు ఇంటి పక్కన మరో కాలు వను శుభ్రపరచడం జరిగినది మా వార్డులోని పారిశుద్ధ్య సమస్యను పట్టించుకోని కారణంగా కమిషనర్ గారికి మా వినతిని తెలియజేయడం జరిగినది దానికి తిరిగి బదులుగా సానిటరీ సెక్రటరీ మాకు సమాధానం చెప్పడం లేదు అని మాకు చెప్పడం జరిగింది కాబట్టి ఈ విషయాన్ని గూర్చి తగిన చర్యలు తీసుకొని మా వార్డుకు సరైన పారిశుద్ధ్య శుభ్రతను మెరుగుపరచడానికి సానిటరీ సెక్రటరీ అందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ చైర్పర్సన్ కౌన్సిలర్ శంకరయ్య కోరారు.

ఇనుగుంటలో జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - ఓజిలి: మండలంలోని ఇనుగుంట పంచాయతీ పజ్జ వారిపాలెం హాస్పిటల్ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఇను గుంట పంచాయతీ సర్పంచ్ కొణిదల విజయమ్మ, ఎంపీడీవో రజనీకాంత్, కాటూరు ఫణీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవ్ మరియు వైద్యులు వైద్య సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ లో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో గర్వంగా ఉందన్నారు. పేద ,బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి మండల అధ్యక్షులు పాదర్తి హరినాధ్ రెడ్డి, జడ్పిటిసి గుంట మడుగు రవీంద్ర రాజు, ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, ఆర్మేను పాడు ఉప సర్పంచ్ సుకు కుమార్ రాజు, ఎమ్మార్వో శివరామ సుబ్బయ్య ,ప్రజలు పలువురు నాయకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృష్ణంపల్లిలో సర్వేను అడ్డుకున్న పెత్తందారులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం కృష్ణంపల్లిలో రెవిన్యూ అధికారులు చేస్తున్న సర్వేను కొందరు పెత్తందారులు అడ్డుకున్న సంఘటన గురువారం జరిగింది. దీంతో ఆ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణంపల్లిలో దళితులను సొసైటీ పొలం లోకి వెళ్లకుండా దారికి అడ్డంగా కంచె వేశారు. అదేవిధంగా దళితులకు కేటాయించిన స్మశాన స్థలం కూడా కొందరు ఆక్రమించారు. ఈ ఆక్రమణలు, దారికి అడ్డంగా వేసిన కంచెను తొలగించాలని డిమాం డు చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఇటీవల ఏర్పేడు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అదేవిధంగా ఏర్పేడు తహసీల్దారు శివప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో కృష్ణంపల్లి వద్ద వివాదాస్పద భూముల్లో సర్వే చేయాలని తహసీల్దారు శివప్రసాద్ నిర్ణయించారు. సర్వే చేయడానికి రెవిన్యూ సిబ్బందిని పంపారు. అయితే కృష్ణంపల్లికి చెందిన కొందరు పెత్తందారులు సర్వే చేస్తున్న రెవిన్యూ సిబ్బందిని అడ్డుకున్నారు. వారిపై దౌర్జన్యానికి దిగారు. సచివాలయం సర్వేయరు, వీఆర్వోను గ్రామంలోకి రానివ్వకుండా కొంతమంది ఆకతాయి రౌడీలను పంపించి గొడవలు రేపారు. గ్రామంలో అలజడి సృష్టించి అక్కడ నుండి రెవెన్యూ అధికారులను తరిమేశారు. ఈ చర్యను వ్యవసాయ కార్మిక సంఘం, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి, అవసర కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసీరాం ఖండించారు. కృష్ణంపల్లి దళిత దళితులకు న్యాయం చేయాలని ఆయన రెవెన్యూ, పోలీసు అధికారులను కోరారు. కాగా హరినాథరెడ్డి, శ్రీహరిరెడ్డి, లక్ష్మణరెడ్డి, గురుమూర్తిరెడ్డి, జయక్రిష్టారెడ్డి, క్రిష్టారెడ్డి అనే వారు రెవిన్యూ ఉద్యోగులను అడ్డుకున్నారని తులసీరాం ఆరోపించారు. వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు గొప్పవరం

ప్రభుత్వ హాస్పిటల్ పరిశీలించి వైద్య సదుపాయాలపై ఆరా తీసిన మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.బాబూజీ సచివాలయం పరిధిలో జగ నన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్‌రెడ్డి విచ్చేసి ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను చైర్మన్ తిలకించారు. అనంతరం హాస్పిటల్ నూ పరిశీలించి హాస్పిటల్లో సదు పాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకో వాలని, వైద్యం సకాలంలో అందించాలని అక్కడ వైద్యులకు తెలియజేశారు.జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని స్థానిక మున్సిపల్ చైర్మన్ అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుం దన్నారు.అనారోగ్యంతో బాధపడే వారికి కావాల్సిన పరీక్షలు, మందులు అందిం చడంతో పాటు ఆపరేష న్లు చేయాల్సి వస్తే అందుకు తగిన సహకారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా ఇటువంటి కార్యక్రమం జరగడం లేదని ఒక ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతుందన్నారు.ఈ శిబిరంలో సుమారు 426 మందికి వైద్య పరీక్షలు జరిపి మందులను, రోగులకూ అందజేశారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కళత్తూరు శేఖర్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బాబురావు, సచి వాలయ సిబ్బంది, వైద్యఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ నరేంద్ర, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవంబర్ 10 లోపు అందుబాటులో

క్రికెట్ స్టేడియం

---- కమిషనర్ హరిత ఐఏఎస్ ----

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో గొల్లవానిగుంట వద్ద నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం నవంబర్ పది లోపు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. గొల్లవానిగుంట వద్ద నిర్మాణంలో వున్న క్రికెట్ స్టేడియం పనులను గురువారం కమిషనర్ హరిత ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు జారీ చేస్తూ నగర ప్రజలకు ముఖ్యంగా క్రికెట్ క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చేలా టర్ఫ్ మ్యాట్ క్రికెట్ క్రీడలు నిర్వహించేలా నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం పనులను నవంబర్ పది లోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా స్టేడియంలోనే నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించి తగు సూచనలు జారీ చేస్తూ ప్రజలు సౌకర్య వంతంగా నడిచేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ విజయకుమార్ రెడ్డి, ఏయికామ్ ప్రతినిధి భాలాజీ పాల్గొన్నారు.

అసంఘటిత రంగ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

---- సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ ----

విశాలాంధ్ర - గూడూరు : ఈ నెల 27న నెల్లూరులో జరిగే అసంఘటిత కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని గూడూరు సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ పిలుపునిచ్చారు. గురువారం గూడూరు సీపీఎం కార్యాలయంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు అధిక సంఖ్యలో అసంఘటిత రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా భవననిర్మాణ రంగం, వ్యవసాయ కార్మికులు, హమాలీ, ఆటో, లారీ, ట్యాక్సీ, ప్రైవేట్ ట్రావెల్స్, షాపింగ్ మాల్స్, స్కీం వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, వర్కింగ్ జర్నలిస్టులు, ప్రైవేట్ పరిశ్రమలు తదితర రంగాల్లో పనిచేసే కార్మికులకు ఎటువంటి జీవిత భద్రత లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ-శ్రామ్ రిజిస్ట్రేషన్ పనులు రాష్ట్ర వ్యాప్తంగా నత్తనడకన సాగుతున్నాయని ఎద్దేవా చేశారు. 1.51 కోట్ల రిజిస్ట్రేషన్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 80 లక్షలు మాత్రమే పూర్తి చేసినట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయన్నారు. సుమారుగా 52.70 శాతం మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందన్నారు. ఇ శ్రామ్ లో నమోదైన వారికి ఇప్పటి వరకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందుతున్న దాఖలాలు కూడా కనిపించడం లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అసంఘటిత రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారందరికి చట్టప్రకారం రావాలసిన ప్రయోజనాలు రాబట్టుకునేందుకు అందరం ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అసంఘటిత రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారందరిని ఐక్యం చేయాలనే లక్ష్యంతో సీపీఎం ఆంధ్రప్రదేశ్ కమిటీ నిర్వహిస్తున్న ఈ సదస్సుకు గూడూరు నియోజకవర్గంలోని అసంఘటిత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ పట్టణ అధ్యక్షులు బివి. రమణయ్య, పట్టణ కార్యదర్శి సురేష్, పామంజి మణి, చంద్రయ్య, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పుట్టా శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ నాయకులు గోపి, కోటి పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం 35 యర్లం పల్లి పల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూతలపట్టు నియోజ కవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ .బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఉచిత వైద్య పరీక్షలు, సీనియర్ వైద్యుల నుండి ఉచిత సంప్రదింపులు, ఉచిత మందులు పంపిణీ చేపట్టి వంద శాతం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని అన్నారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్, రెఫరల్ కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించారు ప్రత్యేక వైద్య నిపులచే డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు ద్వారా కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత కంటి అద్దాలను కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, కానిపాకం ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి,వైస్ ఎంపీపీలు నిత్య సురేష్ రెడ్డి, రోజా ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి, సర్పంచ్ మమతా మల్లీశ్వరిరాజేంద్ర,ఎంపీడీవో నాగరాజు, ఈవోపీఆర్డి కుసుమ కుమారి, డాక్టర్ పూర్ణ లతా, డాక్టర్ చందన, సిహెచ్ఓ సుగుణమ్మ, హెల్త్ సూపర్వైజర్ చిన్నమ్మ, ఎల్. డి. సి.ఉమాపతి, పీఎం ఓఓ హరిప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎంలు, అంగన్వాడి వర్కర్స్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై విస్తృతంగా దాడులు

---- 1.5 కేజీల గంజాయి స్వాధీనం ----

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సెబ్ ఏఎస్పీ ఏ. రాజేంద్ర ఆదేశాల మేరకు గంజాయి నేరాలపై గురువారం విస్తృతంగా తనిఖీలు చేశారు. గూడూరు పట్టణంలోని గమళ్లపాలెంకు చెందిన ఒక వ్యక్తిని అరెస్టుచేసి, అతని వద్ద నుండి 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిని మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ దాడులలో గూడూరు సెబ్ ఎస్ఐ ఏ. శేషమ్మ, ఎం. కిరణ్ సింగ్, రమేష్, వీఎన్. ప్రసాద్, ఎం. కృష్ణ, ఎస్కే బాష, టీజీ ఆనందబాబు, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా కలిశాల గ్రామోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో శరన్నవరాత్రి ఉత్సవాలలో చివరి ఘట్టం కలిశాల గ్రామోత్సవం బుధవారం రాత్రి నుండి గురువారం సాయంత్రం వరకూ ఘనంగా నిర్వహించారు. అరుంధతీయ పాలెంలోని మాతమ్మగుడి నిర్వాహకులు అమ్మవారిని ట్రాక్టర్లో ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిషాసుర వర్ధిని, డ్యాన్సులు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు అమ్మవారిని దర్శించి ప్రసాదాలు స్వీకరించారు. సురేష్ తోపాటు పలువురు నిర్వాహకులు పర్యవేక్షించారు. అలాగే నారాయణమ్మ తల్లి, రాజరాజేశ్వరీ దేవి, కరణాల వీధులలోనూ కలిశాల గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి స్వర్ణ ప్రషన్ టాబ్లెట్లు: సుమన్ ముఖర్జీ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి డాబర్ సంస్థ స్వర్ణ ప్రషన్ టాబ్లెట్లను తయారు చేసి మార్కెట్లోకి విడుదల చేయడం జరిగిందని డాబర్ ఇండియా లిమిటెడ్, గ్రూప్ ప్రొడక్ట్ మేనేజర్ ఎథి కల్స్ సుమన్ ముఖర్జీ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సుమన్ ముఖర్జీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సైన్స్ ఆధారిత ఆయుర్వేద సంస్థ డాబర్ ఇండియా లిమిటెడ్ తిరుపతి వేదికగా 18వ ఆయుర్వేద పర్వలో భాగంగా విప్లవాత్మక పురోగతి ఉత్పత్తిగా స్వర్ణ ప్రషన్ టాబ్లెట్ ను ప్రారంభించిందన్నారు. డాబర్ సంస్థ 139 సంవత్సరాల ఆయుర్వేద వారసత్వ ప్రయాణంలో ప్రకృతితో మమేకమైన జ్ఞానంతో వినియోగదారులకు ప్రామాణికమైన ఆయుర్వేద ఉత్పత్తుల ను అందిస్తున్నామన్నారు. పిల్లల్లో మేధో శక్తిని పెంచడానికి, రోగ నిరోధక శక్తిని పెంచడానికి ఈ స్వర్ణ ప్రషన్ టాబ్లెట్లు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. భారత ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా ఆమోదించబడిన ఈ స్వర్ణ ప్రషన్ టాబ్లెట్లును పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు ప్రతి మాసంలో వచ్చే పుష్యమి నక్షత్రం రోజున అందించాలన్నారు. ఈ టాబ్లెట్ ద్వారా పిల్లల్లో మానసిక ఎదుగుదల అద్భుతంగా పనిచేస్తుందని చెప్పారు. ఈ నెల 27 నుండి 29 వరకు నిర్వహించే 18వ ఆయుర్వేద పర్వ సదస్సులో అభ్యాసకులకు, వినియోగదారుల కోసం ప్రత్యేక సెమినార్ నిర్వహిస్తున్నామ న్నారు. సనాతన భారత వైద్య విధానాన్ని ప్రతి ఒక్కరికి చేరువ చేయాలనే లక్ష్యంతో డాబర్ సంస్థ అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ దినేష్ కుమార్, అసిస్టెంట్ సేల్స్ ఆఫీసర్ వెంకట్రాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఆయుర్వేదం చేరువవ్వాలి : పద్మభూషణ్ వైద్య దేవేందర్ త్రిగుణ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రతి ఒక్కరికి ఆయుర్వేద వైద్యానికి చేరువ చేయడానికి తిరుపతిలో శుక్రవారం నుండి ఆదివారం వరకు తిరుపతి నగరపాలక సంస్థ కచ్చపి ఆడిటోరియంలో ఆయుర్వేద పర్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టిటిడి ఎస్వి ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత ప్రాచీన సనాతన వైద్యమైన ఆయుర్వేదాన్ని ప్రతి ఇంటికి చేరువ చేయడానికి భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఆల్ ఇండియా ఆయుర్వేదిక్ కాంగ్రెస్, టిటిడి ఆయుర్వేద హాస్పిటల్ సంయుక్తంగా ఈ ఆయుర్వేద పర్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ ఆయుర్వేద హాస్పిటల్స్ వారు తయారు చేసిన మందులను, వైద్య పద్ధతులను వివరిస్తారన్నారు. టిటిడి ఆయుర్వేద హాస్పిటల్ వారు తయారు చేసిన 'రూమా సామ్' (నొప్పులకు బామ్) ను ప్రవేశపెడుతున్నామన్నారు. అంతేకాకుండా టీటీడీ ఎస్వీ ఆయుర్వేద కళాశాల ఏర్పాటు 47 పూర్తి చేసుకున్న సందర్భంగా అలుమిని అసోసియేషన్ను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ బి. హరినాధచారి, డాక్టర్ వి.వి ప్రసాద్, డాక్టర్ ఏ. శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.10 వేలు బ్రహ్మోత్సవ బహుమానం

- టీటీడీ ఈఓకు ఎస్.డబ్ల్యు.యూ.ఎఫ్ విన్నపం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీ పరిధిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా రూ.10 వేలు బ్రహ్మోత్సవ బహుమానం ఇచ్చి ఆదుకోవాలని టీటీడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫెడరేషన్ (ఎస్.డబ్ల్యు.యు.ఎఫ్) నాయకులు టీటీడీ ఇఓకు విన్నవించారు. ఈ విష యమై గురువారం ఫెడరేషన్ కార్యదర్శి గోల్కొండ వెంకటేశం, ఉపాధ్య క్షుడు గుణశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు ఈఓ ధర్మా రెడ్డిని కలసి సమస్యలపై చర్చించారు. వాటిలో టీటీడీ ఉద్యోగస్తులకు బ్రహ్మోత్సవం బహుమానం 16 వేలు, కాంట్రాక్ట్ కార్మికులకు 10 వేలు రూపాయలు చొప్పున ఇవ్వమని కోరారు. అందుకు ఈవో స్పందించి బోర్డులో పెట్టి ఇస్తామన్నారు. అలాగే బ్రహ్మోత్సవ బహుమానం ప్రతి సంవత్సరం 10 శాతం పెంచే విధంగా బోర్డులో స్టాండింగ్ ఆర్డర్ ఇవ్వాలని కోరారు. టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాలకు రేట్ ఫిక్స్ చేసి త్వరగా ప్రొసీడింగ్స్ తో పాటు ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు మరో 250 ఎకరాలు స్థలము గుర్తించడం జరిగిందని, త్వరలో కలెక్టర్ మనకు ఇవ్వడం జరుగుతుందని ఈఓ పేర్కొన్నారు. టీటీడీ ఉద్యోగులకు ప్రమోషన్స్ ప్రభుత్వంలో ఇస్తున్న విధానం గానె ప్రొమోషన్స్ పెండింగ్లో లేకుండా ప్రమోషన్స్ త్వరగా కల్పించాలని కోరారు. ఇందువల్ల ఏర్పడిన ఖాళీ పోస్టులను మరణించిన ఉద్యోగ పిల్లలకు కారుణ్య నియామకాల ద్వారా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నాలుగవ తరగతి ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించి ఆదుకోవాలని కోరారు.

టీటీడీలో ముఖ ఆధారిత హాజరు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీ ఉద్యోగుల ముఖ ఆధారిత హాజరు (ఫేసియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్) విధానాన్ని గురువారం టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ధర్మారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ టీటీడీలో 8 వేలకు పైగా రెగ్యులర్ ఉద్యోగులు, 10 వేలకు పైగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరందరికీ ముఖ ఆధారిత హాజ రును అమలు చేస్తామని తెలిపారు. దీనివల్ల ఉద్యోగుల్లో క్రమశిక్షణ, పని సామర్థ్యం పెరుగు తాయని చెప్పారు. తిరుమల, తిరుపతిలోని టీటీడీ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఇతర సంస్థల్లో ముఖ ఆధారిత హాజరును అమలు చేస్తామని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో జెఈవో వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవోలు కస్తూరి బాయి, గోవిందరాజన్, ఐటి జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు గంపల వెంకట రమణా రెడ్డి, గోల్కొండ వెంకటేశం, జాటోత్ భాస్కర్, ఆంజనేయులు,గుణశేఖర్,కట్టమంచిఇందిర, సామిరెడ్డి కల్పనా రెడ్డి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ ఆపండి

---- తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నిరసన ----

విశాలాంధ్ర - గూడూరు : సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను వెంటనే ఆపాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంటా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో గురువారం తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పంటా మాట్లాడుతూ గత మూడు నెలలుగా అక్రమ మైనింగ్ పై కాంగ్రెస్ పార్టీ వివిధ దశల్లో ఉద్యమాలు చేపడుతోందన్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం అక్రమార్కులతో కుమ్మక్కై లక్షల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అక్రమ మైనింగ్ తో మండల స్థాయి అధికారులు రోజుకి 2 లక్షల రూపాయల వరకు సంపాదిస్తున్నారని, వీరిపై ఏసీబీ పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పుడూ లేని విధంగా పాలక, ప్రతిపక్షాలు కలిసి అక్రమ మైనింగ్ చేస్తున్నాయని ఆరోపించారు. అక్రమ మైనింగ్ కు పరోక్షంగా సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ పూల చంద్రశేఖర్, సుమంత్, సీపీఐఎంఎల్ నాయకులు డీపీ పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరంలో వైసిపి పాదయాత్ర

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: సీఎం జగనన్న పాలనలో ఎస్సీ , ఎస్టీ , బీసీ మైనార్టీలకు పూర్తి న్యా యం జరిగిందని ఈ విజయంపై ఈనెల 27వ తేదీ శుక్రవారం తిరుపతి నగర పురవీధులలో సామాజిక సాధికారత పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు. నగరపాలక సంస్థ కార్పొరేటర్లు తో కలిసి కార్పొరేషన్ కోఆప్షన్ నెంబర్ షేక్ హిమాం సాహెబ్ పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో గురువారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర శుక్రవారం ఉదయం 9 గంటలకు స్థానిక బాలాజీ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుండి ప్రారంభమై టౌన్ క్లబ్ , స్విమ్స్ హాస్పిటల్ , వివేకానంద సర్కిల్ , ఓల్డ్ మెటర్నటీ హాస్పిటల్ , ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ , లీలామహల్ , జీవకోన , కొర్లగుంట , వైయస్సార్ మార్గ్ మీదుగా గ్రూప్ థియేటర్స్ చేరు కుని చివరిగా సాయంత్రం. నాలుగు గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. టిడిపి పాలనలో పెత్తందారులదే రాజ్యం అన్నారు. కానీ మన జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆయన తనయుడు ఉపమేయర్ అభినయ రెడ్డిల సారధ్యంలో తిరుపతి మాస్టర్ ప్లాన్లతో. సిటీలోని ఇన్నర్ రోడ్లు పూర్తిస్థాయిలో అభివృద్ధి లో భాగంగా రూపుదిద్దుకున్నాయని తెలియజేశారు. మరోసారి జగనన్న ప్రభుత్వం రావాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని కొనియా డారు.ఈ విలేకరుల సమావేశంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్లు ఉమా యాదవ్, ఆంజనేయులు , పరదేశి, అనిల్ , ఆవుల రాధా, గీత కుమారి , రేవతి , ముని రామిరెడ్డి లతోపాటు వైకాపా నాయకులు తాళ్లూరి ప్రసాద్ , అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర సమాజం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

సత్యవేడు ఆరోగ్య క్యాంపులో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: ఆరోగ్యకర సమాజం కోసమే రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించినట్టు సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు.మండలంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు గురువారంతో ముగిసింది.ఈ నేపథ్యంలో చివరి రోజు సత్యవేడు మూడవ సచివాలయ పరిధికి సంబంధించి స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు.ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ వెంకట రత్నమ్మ గురుప్రసాద్,ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు మునికృష్ణయ్య,ఎంఈఓ రవి,ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యపరంగా ప్రతి కుటుంబాన్ని కవర్ చేయడానికె జగనన్న ఆరోగ్య కార్యక్రమం అన్నారు.ప్రధానంగా నిరుపేద వర్గాలు ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందిం చాలన్నదే కార్యక్రమ ఉద్దేశం అన్నారు.ఇందుకోసం క్యాంపుకు 20 రోజులు ముందుగానే గ్రామ వాలంటీర్లు,ఆరోగ్య సిబ్బంది ప్రతి కుటుంబాన్ని సందర్శించి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగింద న్నారు.అవసరమైన వారికి ఏడు రకాల వైద్య పరీక్షలు కూడా వైద్య సిబ్బంది నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ క్రమంలోనే ఉచిత కంటి పరీక్షలు కూడా నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఉచిత కంటి వైద్య పరీక్షలు ఒక హైలెట్గా నిలిచింద న్నారు.కంటి పరీక్షలు నిర్వహించడమే కాక అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశామన్నారు.వ్యవసాయాన్ని బలో పేతం చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రాలను ప్రారంభిం చడం జరిగిందన్నారు. తదనంతరం దాసుకుప్పం వైద్యులు డాక్టర్ గుణశే ఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ లావణ్య,జనరల్ సర్జన్ మోహన్ కృష్ణ,గైన కాలజిస్ట్ భువన తదితర వైద్య బృందం రోగులను పరీక్షించి ఉచి తంగా మందులను పంపిణీ చేశారు.గురువారం జరిగిన జగనన్న సురక్ష క్యాంపుకు 468 మంది రోగులు పాల్గొనగా ఇందులో పురుషులు199 మహిళలు 242 మంది ఉన్నట్టు సత్యవేడు పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్ ప్రకాష్ పేర్కొన్నారు ఇందులో 27 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 9 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.క్యాంపులో రోగుల నమోదు కేంద్రం, బీపీ షుగర్ వంటి వాటికి వైద్య పరీక్షా కేంద్రం,మందులు పంపిణీ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.జగనన్న సురక్ష క్యాంపు లో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు పౌష్టిక ఆహారాన్ని ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శనలో ఉంచిన పౌష్టిక ఆహారాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు పరిశీలించి రుచి చూశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సురక్ష పోగ్రామ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రాజా,ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం,ఫార్మాసిస్టు భార్గవి,ఏఎన్ఎంలు లావణ్య,సహాయమేరి , శ్రీదేవి,ఇంద్రాణి, రోస్లిన్,మహిళా పోలీసు సునీత,సుకన్య, సచివాలయ పంచాయతీ సెక్రెటరీ హరీష్,డిజిటల్ అసిస్టెంట్ ప్రకాష్, వెల్ఫేర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, వీఆర్వో నాగార్జున,అంగన్వాడి కార్యకర్తలు శశికళ, సువర్ణ, ఆశా వర్కర్లు గంగాదేవి,శాంతి పలు వురు ఆరోగ్య సిబ్బంది ,గ్రామవాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

మానవాళి ఆరోగ్యానికి మిల్లెట్స్ మెట్లు : కృపాలక్ష్మి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండలం వేపంజేరి గ్రామంలోని జడ్పీ హైస్కూల్ పాఠశాల ఆవరణలో గురువారం రాష్ట్ర డిప్యూటీ సీఎం తనయ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృపాలక్ష్మి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే నిత్యం చిరుధాన్యాలను విధిగా తీసుకోవాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే మన సీఎం జగనన్న లక్ష్యం అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలు మా నాన్నగారు డిప్యూటీ సీఎం నారాయణస్వామిని గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారని, నాన్నగారిని ఆశీర్వదించిన మీరు భవిష్యత్తులో నన్ను ఆశీర్వదించాలని ఆమె కోరారు. నాన్నగారి బాటలో నడిచి నియోజకవర్గాన్ని ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిబ్బంది స్వచ్ఛందంగా ఏర్పాటుచేసిన పోషకాహార స్టాళ్లను ఆమె పరిశీలించి ఆమె పోషకాహార విలువలపై అవగాహన కలిగిన ఐసిడిఎస్ సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ నేపథ్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వారికి సురక్ష కిట్లను, కంటి చికిత్స చేసుకొని లోపం ఉన్నవారికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృపా లక్ష్మిని, మండల స్థాయి అధికారులను వైసీపీ మాజీ మండల కన్వీనర్ సురేంద్ర రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, తహశీల్దార్ ఇన్బ నాథన్, డా. షర్మిల, డా. ప్రశాంత్, వైసిపి మాజీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, నాయకులు మగిమైదాస్, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది జీవ, మహిళా పోలీసులు, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగనన్న అవసరాన్ని ఇంటింటా ప్రజలకు తెలియజేయండి

----- నియోజకవర్గ పరిశీలికులు జింక చలపతి -----

విశాలాంధ్ర - పుంగనూరు: వైఎస్ఆర్సిపి గెలుపే లక్ష్యంగా వాలంటీర్లకు గృహ కన్వీనర్లకు గృహ సారధులకు వైసిపి శ్రేణులకు కౌన్సిలర్లకు మున్సిపల్ చైర్మన్ హలీం భాష అధ్యక్షతన నియోజవర్గ పరిశీలికులు జింక చలపతి వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలికులు జింక చలపతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో తెలిపిన జగనన్న నవరత్నాలు నూటికి 99% అమలు చేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో ఎన్నడు ఏ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు గత ప్రభుత్వం లో టిడిపి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చిన పాపాన పోలేదని తెలియజేశారు మరల బూటకపు ఉత్తుత్తి హామీలు ఇచ్చి ప్రజల్లో ఆకర్షించే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రజల్లోకి రావడం జరుగుతున్నదని టిడిపి నాయకుల మాటలను నమ్మి ప్రజలు మోసపోకూడదని తెలియజేస్తున్నామ న్నారు తెలుగుదేశం పార్టీ ఎత్తుగడలను ఎండబెట్టే విధంగా నవంబర్ ఒకటవ తేదీ నుండి ప్రతి నాయకుడు కార్యకర్త కౌన్సిలర్ సర్పంచ్ ఎంపీటీసీ గృహ కన్వీనర్ గృహ సారథులు మూడు నెలల పాటు ప్రజలలోనే ఉండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినసంక్షేమ పథకాలను ప్రజలుకు వివరించి జగనన్న మళ్లీ రావడం రాష్ట్రానికి అవసరం అనే నినాదంతో ముందుకు సాగాలని సూచించడం జరిగింది ప్రతి సచివాలయ పరిధిలో కౌన్సిలర్ గృహ సారథి గృహ కన్వీనర్ వాలంటరీ సమన్వయం చేసుకొని ఇంటింటా ప్రజావసరాలు గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అదే రీతిలో గత ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఏ సంక్షేమ పథకాల అమలు చేశారు వాటి గురించి మన ప్రభుత్వం ద్వారా ప్రజలుకు అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి వైసిపి బుక్ లైట్ ద్వారా ప్రజా స్పందనను తెలియజేయాలని కోరారు పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్లక్ష్యం వహిస్తే రాబోయే ఎన్నికల్లో ఘోరంగా దెబ్బ తినే ప్రమాదం ఉన్నదన్నారు ఎప్పటికప్పుడు మున్సిపల్ చైర్మన్ హలీం భాష పట్టణ కన్వీనర్ వరద రెడ్డి పట్టణ అధ్యక్షులు గంగారపు జయరాం ఈ మూడు నెలల కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళలు చైర్మన్ కొండవీటి నాగభూషణం వైస్ చైర్మన్ లలిత కుమారి కొండవీటి నాగేంద్ర వక్ బోర్డు చైర్మన్ అమ్ము మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా కౌన్సిలర్లు కొండవీటి నటరాజ జెఎంసి నరసింహులు కాళిదాసు జైకుమార్ యాదవ్ పెయింట్ శ్రీనివాసులు నియోజకవర్గ కన్వీనర్ రవితేజ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం



విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఏడవ వార్డులో మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష గురువారం రోజున ఇంటింటా జగనన్న అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వార్డులోని ఇంటింటా తిరిగి జగనన్న రాష్ట్రానికి అవసరం అనే నినాదాన్ని ప్రజలకు వివరించడం జరిగింది ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా అందించడం జరిగింది ఈ సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించడం కొరకు వాలెంటర్ వ్యవస్థను తీసుకుని వచ్చి ఎప్పటికప్పుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగుతున్నది అన్నారు ఎప్పటికప్పుడు ప్రజా అవసరాలు గుర్తించి సమస్యల పరిష్కారం కోసం పనిచేయడం జరుగుతుం దన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలవుతున్నాయన్నారు ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొని రావడం జరిగిందని తద్వారా పేద ప్రజల కు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు నాడు నేడు ద్వారా విద్యాభివృద్ధి చేయడం జరిగిందన్నారు పట్టణంలో బైపాస్ రోడ్డు మినీ బైపాస్ రోడ్ ఎంబిటి రోడ్డు ని ఏర్పాటుచేసి విద్యుత్ దీపాలతో సుందరీ కరణ రూపంలో పట్టణాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు హైదరాబాద్ తరహాలో పట్టణంలో సుమారు నాలుగు ఐదు కోట్ల రూపాయలతో ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసి అక్కడ టూరిజం ఘాటును అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్కు ఏర్పాటు చేయడం జరిగిందని ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పట్టణ పరిధిలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సహాయ సహకారాలతో చేయడం జరిగిందన్నారు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న వైఎస్సార్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో జేజేలు పలకాలని కోరారు ఈ కార్యక్రమంలో గృహ సారధులు కన్వీనర్లు వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నూతనవధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మనోహర్



విశాలాంధ్ర - కార్వేటినగరం : నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ కార్వేటి నగర్ మండలంలోని సిడి కండిగ సర్పంచ్ మంగమ్మ కుమారుడు భరత్ కుమార్ కోడలు నికితను గురువారంఇంటి వద్ద. ఆశీర్వదించారు ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మంగమ్మ గోవింద స్వాములు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ ను సాల్వ్ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిటీ గండిగా గ్రామస్తులు టికేయంపేట గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ రంగపల్లి మునస్వామి, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి, పీకే ఎం బెట్టు సర్పంచ్ గోవిందస్వామి, గ్రామ పెద్ద లక్ష్మీపతి రెడ్డి, గ్రామస్తులు వెంకటేష్, మునిమండడి,సుబ్బయ్య,బుద్ర వెంకటేష్,మురళి, కేశవ శెట్టి, సంతోష్, నరసింహులు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మన రాష్ట్రానికి మంచి భవిష్యత్తు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండల కేంద్రంలోని షాదీమహల్ నందు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డి అంటేనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. మరోసారి వైసీపీని గెలిపించాలని గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, ఎంపీపీ మోహన్ , వైస్ఎంపీపీలు నిత్య సురేష్ రెడ్డి, రోజా ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు చిగరపల్లి గణేష్ రెడ్డి, చిన్నారెడ్డి, కానిపాకం చైర్మన్ మోహన్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రతాప్ రెడ్డి,కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి ఎంపీటీసీలు లతా రాజేష్ రెడ్డి, మమతా సురేంద్ర, రైతు సంఘం ఉపాధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రాగూరి భార్గవ్ రెడ్డి, రామచంద్ర, బుల్లెట్ రాము, బ్రహ్మ తేజ, సచివాలయాల కన్వీనర్లు, గ్రామ సారథులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఆయుధాలు ప్రదర్శన

విశాలాంధ్ర- చిత్తూరు: పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరులైన పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చిత్తూరులోని ఏ.ఆర్ పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, గురువారం ప్రారంభించారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శనలో ఉంచారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహి స్తున్నామన్నారు. పోలీసు వ్యవస్థ పనితీరు గురించి, పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాల గురించి కళాశాల, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. విచ్చేసిన విద్యార్థులకు ఆయుధాల గురించి ఎఆర్ సిబ్బంది అవగాహన కల్పిస్తారు అన్నారు. ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ ఓపెన్ హౌస్ రెండు రోజులు పాటు కొనసాగు తుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో డాగ్ స్క్వాడ్, ఆయుధాల ప్రదర్శన, బాంబు డిటెక్షన్ స్క్వాడ్ విభాగం, కమ్యూనికేషన్ విభాగము, ఫింగర్ ప్రింట్స్ క్లూస్ టీం, ట్రాఫిక్ విభాగము, దిశా యాప్ పై అవగానన, పోలీస్ ఆఫీసర్స్ కేడర్స్, ఎర్రచందనం, సైబర్ క్రైమ్ ప్రత్యేక స్టాల్ ను ప్రదర్శన ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనను విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల యువతలో అవగాహన కల్పించారు, పోలీస్ వాహనాల ప్రదర్శన, ఫ్రీ గో వెహికల్స్, దిశా మొబైల్ రెస్ట్ రూమ్స్ వాహనము తదితర వాహనాలను ప్రదర్శనలో ఉంచారు. ప్రత్యేక థియేటర్ ఏర్పాటు చేసి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు పోలీసుల త్యాగాలు, సైబర్ క్రైమ్ వీడియోలు ప్రదర్శించారు. అనంతరం పలు అంశాలపై విద్యార్థులు పోలీసులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎల్.సుధాకర్, శ్రీల క్ష్మీ, డి.ఎస్పీ లు శ్రీనివాస మూర్తి, శ్రీనివాస రెడ్డి, బాబు ప్రసాద్, విష్ణు రఘువీర్, శ్రావణ్ కుమార్,పలువురుసిఐలుఎస్ఐలుఇతరపోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దంపతులకు సన్మానం

విశాలాంధ్ర - పలమనేరు : బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయ దంప తులకి గురువారం ఘనంగా సన్మానం చేశారు. వివరాలు.... గంగ వరం మండలం జె.ఆర్.కొత్తపల్లి పాఠశాలలో గత పది సంత్సరాల పాటు పనిచేసి బదిలీపై వెళ్లిన రామమోహన్ ఆయన సతీమణి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన పొన్నమాకులపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని శశికళ లను జె.ఆర్.కొత్తపల్లి పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రవి కుమార్ ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్,ఏ.ఆర్.కుమార్ గ్రామస్థులు పాఠశాల భోజన సిబ్బంది నారాయణమ్మ,ప్రమీలాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యా యులు రామమోహన్ జె.ఆర్. కొత్తపల్లి ప్రధానోధ్యాయులు జాకీర్ హుస్సేన్‌లు మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు బోధించే పాఠాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు చక్కగా చదువుకొని ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రులు ఆశించే విధంగా ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామా నికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు.ఈ సంద ర్భం గా వక్తలు మాట్లాడుతూ....బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు రామ మోహన్ పాఠశాలకు చేసిన సేవలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిఆర్పీ పరిధిలోని ఉపాధ్యాయులు నరేంద్ర, అశోక్, శ్రీనివాసులు, సిఆర్పీలు చలపతి, ప్రకాశ్‌లు పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో అతిథిగా ఎంఈఓ బి 2 శ్రీనివాసులు పాల్గొని పాఠ శాలకమిటీ ,గ్రామస్థుల,ఉపాధ్యాయబృందమునుఅభినందించారు.

ఘనంగా గంగమ్మ పూజా మహోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు : నియోజకవర్గం వి.కోట మండలంలోని ఎస్. బండపల్లిలో గురువారం శ్రీ గంగమ్మ పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ మాజీ మంత్రివర్యులు శ్రీ. ఎన్ అమరనాథ రెడ్డి హాజరై సాంప్ర దాయంబద్ధంగా అమ్మవారికి పూజా సామాగ్రిని సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మవారి దీవెన లు మనకు కలగాలని ఆయన అమ్మ వారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యు లు ఆయనకు ఘనంగా స్వాగతం తెలియజేసి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టీడీపీ నేత ప్రముఖ వైద్యులు డాక్టర్ సురేష్ బాబు, వి.కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రంగనాథ్,రాంబాబు,ధీరజ్‌పలువురుమండలనాయకులుపాల్గొన్నారు.

తిరుపతిలో రాయలసీమ కథా సాహిత్యానికి ఆధ్యుడు కే.సభా శత జయంతి సంస్మరణ సభ

విశాలాంధ్ర - పలమనేరు : చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్తలు పలమనేరు బాలాజీ, సాకం నాగరాజ రాయలసీమ కథాసాహిత్యానికి ఆధ్యుడు, ఉపాధ్యాయుడు,పాత్రికేయుడు, సంపాదకుడు రైతాంగ ఉద్యమ నాయకుడు కే.సభా శతజ యంతి సంవత్సరం సందర్భంగాకే.సభా సంస్మరణ సభను అక్టోబర్ 29వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకుతిరుపతి పట్టణం బైరాగి పట్టెడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశం మందిరంలో తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నారని, చిత్తూ రు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్తలు పలమనేరు బాలాజీ, సాకం నాగరాజ తెలిపారు.ఈ సందర్భంగా 'తెలుగు కథ రచయితల వేదిక' హైదరాబాద్ వారు ప్రచురించిన 38మంది రచయితల కథా సంకలనం మా కథలు 2022 ను స్వర్గీయ కే .సభా గారికి అంకితమిస్తూ నిర్వహించే ఈ పుస్తక పరిచయ సభలో డాక్టర్ మధు రాంతకం నరేంద్ర, ఆర్,సి,కృష్ణ స్వామి రాజు,డాక్టర్ నెమిలేటి కిట్టన్న ఆకుల మల్లేశ్వర రావు తదితర సాహితీవేత్తలు పాల్గొంటారని, జిల్లాలోని రచయితలు కవులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా పలమనేరు బాలాజీ,సాకం నాగరాజ. చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్తలుతెలిపారు.

అమృత్ సరోవర్ చెరువు చెక్ డ్యామ్‌ను పరిశీలించిన కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ బృందం



విశాలాంధ్ర -సదుం : చిత్తూరు జిల్లాకు రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ సచీంద్ర కుమార్ పట్నాయక్, శాస్త్రవేత్త సోమరేంద్రో సింగ్ లు గురువారం ఉదయం పుంగనూరు నియోజకవర్గం,సదుం మం డలం తాటిగుంట పాళ్యం పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన వర్షపు నీరు సంరక్షణ, చెరువులు పునరుద్ధ రణ,అభివృద్ధి అమృత్ సరోవర్, చెక్ డ్యామ్ అభివృద్ధి పనుల పురో గతిని కమిటీ బృందం పరిశీలించారు.కేంద్ర జల శక్తి అభియాన్ కమిటీ బృందం వెంట డ్వామా పిడి గంగభావాని,వాటర్ షెడ్ అదనపు పిడి ఉమా దేవి, ఏ పిడిలుసునీల్,శ్రీనివాసులు,ఏపిఓలురైతులు పాల్గొన్నారు.

వినాయకుని సన్నిధిలో కొడాలి నాని

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శ నార్థం ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు గుడివాడ శాసనసభ్యులు కొడాలి నాని కుటుంబ సభ్యులతో గురువారం కాణిపాకం విచ్చేశారు. వీరిని ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి మరియు ఈవో వెంకటేశు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎస్ వి కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసరావు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

31 నుండి గడప గడపకు మన ప్రభుత్వం

... ఎంపీపీ...

విశాలాంధ్ర - వి. కోట: ఈ నెల 31 వ తేది నుండి జవునిపల్లి పంచాయతీ గ్రామ సచివాలయం పరిధిలో రెండు రోజుల పాటు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎంపీపీ యువరాజ్ తెలిపారు. మంగళ, బుధ వారాల్లో జరిగే కార్యక్రమంలో శాసన సభ్యులు వెంకటేగౌడ పాల్గొని "గడప గడపకు మన ప్రభు త్వం"కార్యక్రమం ద్వారా గత నాలుగున్నర సంవత్సరాల ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేసిన విధానంపై ప్రజలతో మమేకమై ఇంకా మంచి పాలన అందించేందుకు ప్రజలనుండి వారికి కావాల్సిన అం దాల్సిన పథకాలను అందజేసేందుకు ముందుకు వెళతారన్నారు. కార్యక్రమం విజయ వంతం చేయడానికి సంబంధిత సిబ్బంది, వాలం టీర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ చలపతి , వైస్ సర్పంచ్ ,సచివాలయ కన్వినర్లు, గృహసారదులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వికలాంగుల సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో వికలాంగుల సంఘం ఏర్పాటు చేసినట్లు శంకర్ రావు తెలిపారు. గురువారం ఎన్నుకున్న కమిటీ లో మండల వికలాంగుల అధ్యక్షుడుగా నాగరాజు ఉపాధ్యక్షులుగా సరస్వతి, జమున, సునంద సంతబాయ్.కార్యదర్శిగా సి. బాలసు బ్రమణ్యం జాయింట్ సెక్రటరీగా బాబు కోశాధికారిగా ఎస్. సిద్ధార్థ గౌరవ అధ్యక్షులుగా సుబ్బేగౌడు, జైపాల్, సంపంగి గౌడ్, సతీష్.లను ఎన్నుకోగా కమిటీ సభ్యులు గా కాంతమ్మ, ఎం. రవి చంద్ర. జైపాల్ శ్రీనివాస్ గౌడు, శివప్ప, లోకేష్, ప్రజారాజ్యం. లు ఉన్నారు. సంఘం ఏర్పాటు సందర్భంగా మండల తహసీల్దార్ ను కలసిన విక లాంగులు కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా స్పందించిన తహసీ ల్దార్ స్థలం మంజూరు సహకరించనున్నట్లు తెలిపారన్నారు. హామీ మండల ఎంపీపీ యువరాజ్ వికలాంగుల కలసి ముచ్చటిం చారు. అనం తరం మూడు చక్రాల స్కూటీ లు, ట్రై సైకిళ్లు , వినికిడి యంత్రాలు లాంటివి రాబోయే వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3 కల్లా మంజూరుచేయిస్తామని హామీ ఇచ్చారని శంకర్రావు పేర్కొన్నారు.

ఐరన్ ఫ్లోక్ ఆసిడ్ టాబ్లెట్స్ పై అవగాహన

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లె వైద్యాధికారి ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి గర్ల్స్ హై స్కూల్ నందు సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ ఆరోగ్య విద్య బోధిస్తూ ఐరన్ ఫ్లోక్ ఆసిడ్ టాబ్లెట్స్ మింగడం వలన రక్తహీనతను నివారించ వచ్చునని తెలిపారు. చేతులు, వ్యక్తిగత శుభ్రత పాటించుట ప్రతి ఒక్కరూ మరుగు దొడ్లు వాడుట ద్వారా నులిపురుగులను నివారించవచ్చునని మరియు రక్తహీనత పోషకా హార లోపం రాకుండ చేయవచ్చునని అన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరిగి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు మరియు సీజనల్ వ్యాధులు నివారణ , పరిసరముల పరిశుభ్రత, గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, టీచర్లు, ఆశలు పాల్గొన్నారు.

దేవస్థానం సిబ్బందికి బియ్యం వితరణ



విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు పనిచేయు సిబ్బంది అందరికీ 2023 వార్షిక బ్రహ్మోత్సవాల బియ్యం బహుమానాన్ని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు చిగరపల్లి గణేష్ రెడ్డి, చిన్నారెడ్డి,రవి రెడ్డి, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడానికే జగనన్న ఆరోగ్య సురక్ష :ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం మునిసిపాలిటీ మోడల్ కాలనీ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ భరత్, మునిసిపల్ చైర్మన్ డా. సుధీర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వేలాది మంది పేద ప్రజలు మెరుగైన వైద్యాన్ని పొందుతు న్నారని, వైద్యం కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయలేని, వారి వారి వార్డులు గ్రామాల నుండి ఆసుపత్రికి పోలేని పరిస్థితుల్లో సైతం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజలకు వరంలా వైద్యం చేయించడం జరుగుతుందని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సార థ్యంలో ఇలాంటి మహోత్తర కార్యక్రమాలను చేపట్టడం చాలా హర్షించదగ్గ విషయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో డా. సుభాష్, కౌన్సిలర్లు రంగన్న , జగన్ , మోహన్ రామ్ ,నాగరాజ్ , సయధ్అలి , రాజ్ కుమార్ , ఎం.ఆర్. సురేష్ , వైఎస్సార్సీపీ నాయకులు మోహన్, సుబ్రహ్మణి, ఇలియాస్, జీలని, షకీర్, నసీర్, నవాజ్, శీన, ప్రభుత్వ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని కుప్పం మున్సిపల్ రెండవ వైస్ చైర్మన్ డా. హఫీజ్ అన్నారు.

నేడు బంగారుపాళ్యంలో జగనన్నకు చెబుదాం

----- జిల్లా కలెక్టర్ -----

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణలో భాగంగా శుక్రవారం బంగారు పాళ్యం ఎంపిడిఓ కార్యాలయంలో ఉ.10.30 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల, గ్రా మ స్థాయి అధికారులు ప్రజా ప్రతి నిధులు సంబంధిత మం డలం లో నిర్వహించే జగనన్నకుచెబుదాంకార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర - చౌడేపల్లి : దుర్గ సముద్రం చారాల శెట్టిపేట ఆమినగుంట గడ్డంవారిపల్లి పరికి దొన పంచాయతీలలో సచివాల యాలలో శిక్షణ తరగతులు ప్రారంభించిన,సచివాలయాల మండల కన్వీనర్, శ్రీమతి రుక్మిణమ్మ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, శ్రీ కె అంజిబాబు , జడ్పిటిసిదామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, వైస్ ఎంపీపీనరసింహ యాదవ్ , సుధాకర్ రెడ్డి , సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి ,ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణ్ భరత్ , సర్పంచ్ ఓబుల్ రెడ్డి , విజయ కుమారి , సరస్వతమ్మ ,ఎక్స్ ఎంపిటిసి చెంగారెడ్డి , ఎంపీటీసీ శ్రీ రాములు , అల్తాఫ్ , సద్దాం , మణి రాజు , వైస్ సర్పంచి యశ్వంత్ రాజు, యో గానంద , హనుమంతరెడ్డి , రమణ ,సూరి, గోవిందు, రవికుమార్, గోపి ,రాజన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు రాజు, శంకరప్ప, జేసీ సీ కన్వీనర్లు,గృహ సారథులు, వాలంటరీస్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ఈ - పంట నమోదు - సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని 13 రైతు భరోసా కేంద్రాలలో ఖరీఫ్ 2023లో రైతులు సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేయడం జరిగింది. సోమల మండలం మొత్తం 3396 రైతులు 8235 ఎకరాలు ఈ పంట నమోదు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన జాబితాలను సామాజిక తనీఖీ కోసం సంబంధిత 13 రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 26-10-2023 నుండి 29-10-2023 వరకు ప్రదర్శించడం జరుగుతుంది. అదేవిధంగా స్థానిక సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ - పంట నమోదు పై ప్రతి రైతు భరోసా కేంద్రం లోనూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది. రైతులు అందరూ ఈ లిస్ట్ లలో వారి వారి పేర్లు మరియు వారు వేసిన పంట, విస్తీర్ణం అన్నీ పరిశీలించుకుని ఏదైనా అభ్యంతరాలు ఉన్నచో రైతు భరోసా కేంద్ర సిబ్బందికి 29-10-2023 లోపు తెలియజేసిన యెడల వాటిని సరిచేసి వ్యవసాయ అధికారివారికి పంపడం జరుగుతుంది. వాటిని 30-10-2023 వ తారీఖున వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ గారు పరిశీలించి అభ్యంతరాలు సరియైనవి అయితే బయో మెట్రిక్ వేసి వాటిని పరిష్కరించి ఆన్లైన్ చేయడం జరుగుతుంది.. కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సోమల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు.

బూరగ మంద సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర -సదుం : సదుం మండలం బూరగమంద సచివాలయం పరిధిలో 26.10.2023, గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ బోర్డు సలహా సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి,సదుం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ వరప్రసాద్, జేసీఎస్ సదుం మండల కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ లోకేష్ , బూరగ మంద సర్పంచ్ వెంకటరమణ, వైస్ సర్పంచ్ సరిత , మొరవపల్లె సర్పంచ్ జగన్నాథం,ఎంపీటీసీ మల్లిఖార్జున, వైసీపీ నాయకులు రెడ్డెప్ప రెడ్డి, వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి, శివారెడ్డి, నాగరాజు, సుబ్బన్న పాల్గొన్నారు. సదుం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ గిరీషా ఇచ్చిన సమాచారం మేరకు 387 మంది వివిధ రకాల వైద్య సేవలు పొందారని చెప్పారు.ఇద్దరిని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ కి రెఫెర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చరణ్, డాక్టర్ సుచిత , స్పెషలిస్ట్ డాక్టర్స్ కిషోర్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ అన్నపూర్ణ (గైనాకలాజిస్ట్), ఆప్తమాలాజిస్ట్ పెంచలయ్య, ఎంపీహెచ్ఈఓ ఉదయ్ భాస్కర్,హెల్త్ సూపెర్వైజర్ నీలకంఠ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రషీద్, సదుం మండల వైద్య సిబ్బంది, వాలంటీర్స్, సచివాలయ కన్వినర్స్,గృహ సారథులు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు

వరత్తూరు ఏఎన్ఎం ప్రభావతి గుండెపోటుతో మృతి



విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : మండలంలోని వరత్తూరు ఎఎన్ఎం గా పనిచేస్తున్న ప్రభావతి గుండెపోటుతో మరణించారు. మండలంలోని తూగుండ్రం గ్రామానికి చెందిన ప్రభావతి (50) వరత్తూరు ఎఎన్ఎం గా పనిచేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి ఈమెకు గుండెనొప్పి రావడంతో వెంటనే వారి బంధువులు చిత్తూరు కు తరలి స్తుండగా మార్గమధ్యంలో నే ప్రభావతి మరణించినట్లు వారి బంధు వులు తెలిపారు. ప్రభావతి భౌతిక కాయానికి తూగుండ్రం సర్పంచ్ శ్రీ బాబు, తూగుండ్రం పీహెచ్సీ డాక్టర్ లు దివ్య, ప్రశాంత్, పీహెచ్ ఎన్ శాంతి, ఫార్మా సిస్ట్ రజియా సుల్తానా, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, సూపర్ వైజర్ క్రిష్టమ్మ, పలువురు వైద్య సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

29న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023

విశాలాంధ్ర - తిరుపతి: ప్రారంభించిన రోజు నుంచీ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు,రచయితలు, నిర్మాతలు,చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీతెలుగు తిరుగులేని ఎదుగుదల కొనసాగుతోందని ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను ప్రదానం చేయడం ద్వారా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి ఏటా వైభవంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈసంవత్సరం మరింత ఘనం గా జరిగిందని, జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023 వెండితెర, బుల్లితెర తారల తళుకులుతోఅత్యంత వైభవంగా సాగిన కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 29సాయంత్రం 6గంటలకు ప్రారంభం కానుందన్నారు. అద్భుతమైన ప్రదర్శనలతో వినోదంగా సాగే ఈ కార్యక్రమంలో అభిమాన నటులు ఏ అవార్డు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే మిస్ అవకుండా చూడాల్సిందేనని, అంగరంగ వైభవంగా సాగిన కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్ శ్యామల వ్యాఖ్యాతలుగా వ్యవహరించారని చెప్పారు.

ఎంబీఏ ఫలితాలలో విజయం విద్యార్థుల హవా

విశాలాంధ్ర- చిత్తూరు: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆగష్టు నెల 2023 లో నిర్వహించిన ఎంబీఏ రెండవ సంవత్సరం నాల్గో సెమిస్టర్ ఫలితాలలో చిత్తూరులోని విజయం బిజినెస్ స్కూల్ విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి తెలియచేసారు. పరీక్షలకు హాజరైన 116 మంది విద్యార్థులలో 114 స్టూడెంట్స్ అన్ని సబ్జక్ట్స్ నందు ఉత్తీర్ణులు అవ్వగా వారిలో 78 మంది విద్యార్థులు డిస్టింక్షన్ , మిగిలిన వారందరు ప్రథమ శ్రేణి లో పాస్ అయ్యారు అని వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి విద్యార్థుల ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

29న పాక్షిక చంద్రగ్రహణం

- 28 రాత్రి 8 గంటల పాటు శ్రీవారి ఆలయం మూత

విశాలాంధ్ర - తిరుమల : అక్టోబర్ 29వ తేదీన పాక్షిక చంద్రగ్రహణం కారణంగా అక్టోబర్ 28న రాత్రి 7.05 గంటలకు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేసి అక్టోబరు 29వ తేదీ తెల్లవారుజామున 3.15 గంటలకు తెరుస్తారు. దాదాపు ఎనిమిది గంటల పాటు ఆలయ తలుపులు మూసి ఉంటాయి. అక్టోబర్ 29వ తేదీ తెల్లవారు జామున 1.05 నుండి 2.22 గంటల మధ్య పాక్షిక చంద్రగ్రహణం పూర్తవుతుంది. ఈ కారణంగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని అక్టోబరు 28న సాయంత్రం 6 గంటలకు మూసివేసి అక్టోబరు 29న ఉదయం 9 గంటలకు తెరుస్తారు. ఈ సమయంలో అన్నప్రసాదాల పంపిణీ ఉండదు. అదేవిధంగా, అక్టోబర్ 28న సహస్రదీపాలంకారసేవను, వికలాంగులు, వయోవృద్ధుల దర్శనాన్ని టీటీడీ రద్దు చేసింది. భక్తులు ఈ విషయాలను గమనించి అసౌకర్యానికి గురికాకుండా తిరుమల యాత్రకు ప్రణాళిక రూపొందించుకోవాలని కోరడమైనది.

వైభవంగా విరుపాక్షమ్మ పుష్ప యాగం

విశాలాంధ్ర- రామచంద్రాపురం : మండలంలోని సి చుట్టూ గుంట రామాపురం గ్రామంలో వెలసిన విరూపాక్షమ్మ అమ్మవారికి దసరా ఉత్సవాలు అనంతరం గురువారం కొట్టే దొరస్వామి రెడ్డి- మీనాక్షమ్మ కుమారుడు కొట్టే వేణనాథంరెడ్డి -తులసి దంపతులచే అంగరంగ వైభవంగా పుష్పయాగం నిర్వహించారు సుమారు 100 కిలోల వివిధ రకాల పుష్పాలతో ఉభయదాతల నివాసం నుంచి మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారి ఆలయం వద్దకు తీసుకువచ్చారు ప్రధాన అర్చకులు కృష్ణ మూర్తి అమ్మవారికి వివిధ సుగంధ భరిత ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద మంత్రోత్సరణల నడుమ పుష్పయాగం నిర్వహించారు అనంతరం వేణునాథంరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో వెలసిన విరుపాక్షమ్మ అమ్మవారికి ఈ యేదాది నుంచి ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో పూజించి దసరా ఉత్సవాలు అనంతరం బెంగళూరు నుంచి వివిధ రకాల పుష్పాలతో పుష్పయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పూజారి అమర్ నాథ్ రెడ్డి,కొల్లాంగుంట మునికృష్ణారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, పరిసర గ్రామాల్లోని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి గురువారం కర్ణాటక రాష్ట్రం ఉడిపికి చెందిన గణేష్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలసి రూ.40వేలు విరాళంగా అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి (ఫోటో 11)

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు వీరికి దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసులు నాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, ఆలయ ఏఈవో సతీష్ మాలిక్, ఆలయ పర్యవేక్షకులు సుదర్శన్, పీఆర్వో కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

29న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలనే డిమాండుతో ఈ నెల 29వ తేదీ ఆదివారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఏపీటీఎఫ్ 1938 ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద గురువారం భోజన విరామ సమయంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఏపీటీఎఫ్ నేతలు రేగంటి దేవానంద్, మహిళా కార్యదర్శి ఇందిరమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీపీఎస్, జీపీఎస్ తమకు వద్దు అన్నారు. పాత పెన్షన్ మాత్రమే అమలు చేయాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వెంటనే అమలు చేయాలన్నారు. పాఠశాల విద్యను నాశనం చేస్తున్న 117 జీ.వో ను రద్దు చేయాలని డిమాండు చేశారు. సీపీఎస్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలు వేంటనే విడుదల చేయాలన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి ఉపా ధ్యాయులను నియమించి విద్యా వ్యవస్థ బలోపేతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 11వ పీఆర్సీ ఆరియర్స్, డీఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రతి నెల 1వ తేదీనే ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే వైసీపీ సర్కారును ఇంటికి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జి శివ కుమార్, ఏపీసీపీఎస్ సంఘ నేతలు సుబ్బారెడ్డి, శ్రీనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేయి చేయి కలుపుదాం చంద్రన్నకు మద్దతు పలుకుదాం

.... డాక్టర్. మస్తాన్ యాదవ్ ....



విశాలాంధ్ర - వెంకటగిరి: డాక్టర్ మస్తాన్ యాదవ్ గ ఘన స్వాగతం పలికి శాలవాలతో సత్కరించిన వెంకటగిరి మండలం, పారువోలు పంచాయితీ సీసీ కండ్రిగ,అరుంధతివాడ, హరిజనవాడ గ్రామ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులుతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ చేయి చేయి కలుపుదాం - చంద్రన్నకు మద్దతు పలుకుదాం.అనే కార్యక్రమం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. .లిఅందులో భాగంగా గురువారం పారువోలు పంచాయతీలో సీసీ కండ్రిగ, అరుంధతివాడ, హరిజనవాడ లో చేయి చేయి కలుపుదాం - చంద్రన్నకు మద్దతు పలుకుదాం ...! కార్యక్రమం నిర్వహించారు .ముందుగా పారువోలు లో శ్రీరామ మందిరం రాముల వారికి, గంగమ్మ తల్లికి,మాతమ్మ తల్లికి, శివాలయంలో పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఉండాలని,బాబు గారి ఆరోగ్యం మెరుగుపడాలని,కడిగిన ముత్యంలా త్వరగా విడుదల కావాలని అమ్మవారిని కోరుకొని స్థానిక టీడీపీ నాయకులతో, ప్రజలతో, కార్యకర్తలతో,కలిసి గ్రామం అంతా తిరిగి ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి,బాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు.అలాగే చంద్రబాబు విడుదల చేసిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో గురించి తెలియజేస్తూ రానున్న 2024 వ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేసే ధ్యేయంగా పనిచేయాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలియజేస్తూ ఈ కార్యక్రమం వెంకటగిరి ఆరు మండలాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసి బాబు గారి అక్రమ అరెస్టును ప్రజలందరికీ వివరించునన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

---- నారా భువనేశ్వరి ----

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో తీవ్ర మనోవేదనకు గురై మృతి చెం దిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. 'నిజం గెల వాలి' కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన గురువారం ఆమె తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలో పర్యటి ంచారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో తీవ్ర మనోవేదనకు గురై మృతి చెందిన కుటుంబాలను ఆమె పరా మర్శించారు. తొట్టంబేడు మండలం తంగేళ్ల పాళెంలో మోడెం వెంకట్రమణ, కొణతనేరిలో గాలి సుధాకర్, కాసరంలో పరుచూరి వెంకటసుబ్బయ్య గౌడ్ కుటు ంబ సభ్యులను పరామర్శించారు. వారికి ఒక్కొక్కరికి రూ.3లక్షల వంతున ఆర్థిక సాయం చెక్ రూపంలో అందజేశారు. ఈ సంద ర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ... తన భర్త నారా చంద్ర బాబు నాయుడు ఎలాంటి అవినీతికి పాల్పడక పోయినా జగన్ సర్కారు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిం దన్నారు. తన భర్త అరెస్టుతో చాలా మంది తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. ఇం దులో కొంత మంది ప్రాణాలు పోవడం తమకు తీవ్ర ఆవేదన కలిగి స్తోంద న్నారు. ఈ విషయం నారా చంద్రబాబునాయుడుతో చెప్ప డంతో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేయా లని తమకు సూచించారని నారా భువనేశ్వరి తెలిపారు. చంద్ర బాబు సూచనలతో తాను క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ బాధిత కుటుంబాలకు సాయం చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో ఉంచినా... అక్కడ కూడా ఆయన ప్రజల గురించే ఆలోచిస్తున్నారని నారా భువనేశ్వరి చెప్పారు. ప్రజ లంటే చంద్రబాబుకు ఎంత ప్రేమో దీనిని బట్టి తెలుస్తుందన్నారు. చంద్రబాబును జైలులో బంధిస్తే తెలుగుదేశం పార్టీ బలహీన పడుతుందని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి భావిం చార న్నారు. అయితే అందుకు విరుద్ధంగా టీడీపీ పట్ల ప్రజల్లో సానుభూతి వస్తుండటంతో జగన్ కు దిక్కుతోచడం లేదన్నారు. జగన్ సర్కారు తీరుతో బాధలు పడ్డ తెలుగుదేశం శ్రేణులన అంద రినీ ఆదుకుంటామన్నారు. ప్రజలు కూడా వాస్తవాలు గ్రహించి తెలుగుదేశం పార్టీకి అండగా నిలవా లని నారా భువనేశ్వరి కోరారు. నిజం ఎప్పటికైనా తప్పకుండా గెలుస్తుం దని ఆమె విశ్వా సం వ్యక్తం చేశారు. కాగా అంతకు మునుపు నారా భువనేశ్వరికి శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీసీడ్స్ కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలి కాయి. ఇక తంగేళ్లపాళెం, కొణతనేరి, కాసరం గ్రామాల్లో కూడా నారా భువనేశ్వరికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను చూడటానికి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయు డు, సత్రవాడ మునిరామయ్య, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల అధ్యక్షులు గాలి మురళినాయుడు, రావిళ్ల మునిరాజా నాయుడు, చెంచయ్య నాయు డు, టీడీపీ నేతలు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, చల్లాబాబు, గాలిభాను ప్రకాశ్,నరసింహ యాదవ్, చక్రాల ఉష, గుడ్లూరి మోహన్ కిషోర్ నాయుడు, డాక్టర్ పోతుగు ంట రాజేష్, ఎస్సీవీ దిలీప్, సత్రవాడప్రవీణ్, బాలాజీ నాయుడు తది తరులుపాల్గొన్నారు.

మోండెలెజ్ సహకారంతో రొమ్ము క్యాన్సర్ అవగాహన దినోత్సవం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం లో రొమ్ము క్యాన్సర్ దినోత్సవం చిన్నపాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు మోండెలెజ్ , బాల రక్షభారత్ సంయుక్త ఆధ్వర్యంలో రాజగోపాలపురంలో నిర్వహించడం జరిగినది. బాల రక్షా భారత్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ గారు రొమ్ము క్యాన్సర్ రావడానికి కారణాలు, లక్షణాలు,నివారణ చర్యలు గురించి వివరించారు మరియు స్త్రీలు వాళ్ళ శరీర భాగాలలో వచ్చే మార్పులు గురించి గమనించాలని ఏవైనా నొప్పిలేని గడ్డలు ఉన్నట్లయితే వెంటనే వైద్యుల్ని సంప్రదించవలసినదిగా సూచించారు. సచివాలయం అగ్రికల్చర్ ఆఫీసర్, మదన్ మోహన్ గారు మాట్లాడుతూ పెస్టిసైడ్ వాడి పండించిన ఆహార పదార్థాలు తినడం ప్రధాన కారణమని వివరించారు. రాజగోపాలపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు, వరలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఆహార పదార్థాలు తినడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ గారు ప్రోగ్రాం కోఆర్డినేటర్ హేమంత్ గారు సూపర్వైజర్స్ రాజేష్ ,కిరణ్ కుమారి సుబ్రహ్మణ్యం,తులసి పాఠశాల ఉపాధ్యాయురాలు వరలక్ష్మి గారు అగ్రికల్చర్ ఆఫీసర్ మదన్ మోహన్ గారు పాల్గొన్నారు. మరియు గ్రామప్రజలు,సి . హెచ్ .ఓ ,ఎ ఎన్ ఎమ్.పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి:సిపిఎం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : వడమల పేట మండలంలోని ఎస్ బిఆర్‌పురం లెక్కదాకాలోని 287 సర్వే నంబర్లు పక్కన ఉన్నటువంటి భూమిని భూ కబ్జాదారులు ఆక్రమించుకున్నారు దాన్ని నిరసిస్తూ తాసిల్దార్ ఆఫీస్ ముందు వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేష్ దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ గతంలో ఆ భూమిలో పేదలు సాగు చేసుకుని ఉంటే దానిని భూ కబ్జాదారులు ఆక్రమించుకోవడందారుణమన్నారు గత 30 సంవత్సరాలుగా ఆధీనంలో ఉండిందన్నారు గతంలో ఆ భూములు కి డీకేటి పట్టాలి ఇవ్వాలని తాసిల్దార్ తిరిగిన పట్టించుకోలేదని ఇప్పటికైనా పేదలకు డికెట్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు తాసిల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఆయన స్పందించి జెసిపితో మట్టితోతున్న భూ కబ్జాదాలను అక్కడ నుంచి తరిమి వేయడం జరిగింది న్యాయ విచారణ చేసి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, భూపాల్ రాజేంద్రన్ నాగూర్, చిన్న పాప యేసయ్య, గోపాల్ సరోజా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

వెంకటగిరి రెండవ ఎస్సైగా సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి లోని వారి నివాసంలో వెంకటగిరికి రెండవ గా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డి రామ్ కుమార్ రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎంబీఏ ఫలితాల్లో ఎడ్జ్ ఇంటర్నేషనల్ బీ-స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- తిరుపతి : 2022-23 విద్యా సంవత్సరానికి శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన ఎంబీఏ కోర్సు 4వ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక బంగారుపాళ్యంలోని ఎడ్జ్ ఇంటర్నేషనల్ బీ-స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధిం చారని కళాశాల డైరెక్టర్ జీ.భాస్కర రెడ్డి తెలియజేసారు.వీరిలో ఎన్. పల్లవి,ఎన్.విశ్వచందన్ రెడ్డి, జి.రవీంద్ర మరియు బీ.కీర్తి లు ఉత్తమ ర్యాంకులు సాధించి అత్యుత్తమ ఫలితాలతో మెరిశారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్ జి.భాస్కర రెడ్డి,ప్రిన్సిపాల్ వై. సతీష్ కుమార్ మరియు అధ్యాపకులు అభినందించారు.

ఉద్యోగుల ముఖ ఆధారిత హాజరును ప్రారంభించిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర- తిరుపతి : టీటీడీ ఉద్యోగుల ముఖ ఆధారిత హాజరు (ఫేసియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్) విధానాన్ని గురువారం టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ టీటీడీలో 8 వేలకు పైగా రెగ్యులర్ ఉద్యోగులు, 10 వేలకు పైగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరందరికీ ముఖ ఆధారిత హాజరును అమలు చేస్తామని తెలిపారు. దీనివల్ల ఉద్యోగుల్లో క్రమశిక్షణ, పని సామర్థ్యం పెరుగుతాయని చెప్పారు. తిరుమల, తిరుపతిలోని టీటీడీ కార్యాలయాలతోపాటు విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ఇతర సంస్థల్లో ముఖ ఆధారిత హాజరును అమలు చేస్తామని వెల్లడించారు. ఈ విధానం వల్ల ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ జెఈవో వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఐటి జనరల్ మేనేజర్ సందీప్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో లెప్రసీ రోగి వైద్యంపై ప్రోగ్రామ్ డాక్టర్ ఆరా

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు గ్రామ సచివాలయం మూడవ పరిధిలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లెప్రసీ రోగికి అందుతున్న వైద్యంపై జగనన్న సురక్ష ప్రోగ్రామ్ ప్రత్యేక వైద్యులు డాక్టర్ రాజా ఆరా తీశారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు.ఈ నేపథ్యంలో సత్యవేడు పట్టణం రాజీవ్ నగర్ కాలనీకి చెందిన లెప్రసీ బారిన పడ్డ నాగరాజు జగనన్న సురక్ష క్యాంపుకు హాజరయ్యారు.ఈ క్రమంలో జగనన్న సురక్ష ప్రోగ్రాం ప్రత్యేక వైద్యులు డాక్టర్ రాజా లెప్రసీ రోగి నాగరాజును పరీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రాజా మాట్లాడుతూ వారం క్రితమే నాగరాజుకు అవసరమైన మందులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.మందులు వాడడం వల్ల ప్రస్తుతం వ్యాధి తీవ్రత తగ్గిందన్నారు.అప్పటికప్పుడు పరీక్షిస్తూ నాగరాజుకు మందులను పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ఆయన దాసుకుప్పం వైద్యులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయసలహ సగం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు శ్రీకాళహస్తిలో 'నిజం గెలవాలి' సభ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో శుక్రవార మధ్యాహ్నం 3గంటలకు శ్రీకాళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ పాత ఆర్టీవో కార్యాలయం సమీపంలో నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో 'నిజం గెలవాలి' సభ నిర్వహిస్తున్నట్లు టీడీపీ శ్రేణులు తెలిపాయి. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించే 'నిజం గెలవాలి' సభకు టీడీపీ శ్రేణులు తరలి వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

యస్వీయూకు ఐ యస్ ఓ గుర్తింపు

---- యస్వీయూ ఉపకులపతి ----

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్రంలో 69 సంవత్సరాలుగా అత్యున్నత ప్రమాణాలు గల విద్యనంది స్తున్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఐ యస్ ఓ గుర్తింపు లభించడం పట్ల ఉపకులపతి ఆచార్య కె రాజారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈనెల 25,26 తేదీల్లో హైదరాబాద్ కు చెందిన హెచ్ ఓ యమ్ ఇంటర్నేషనల్ సంస్థ రెండు రోజుల పాటు యస్వీయూను సంపూర్ణంగా పరిశీలన చేసిందని,బృందం సభ్యులు టీమ్ లుగా వివిధ శాఖలను , పరిపాలనా భవనాన్ని విద్యాప్రమా ణాలను, అవస్థాపన సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారని విసి గారు తెలిపారు.ఈ రోజు సాయ ంత్రం ఐ యస్ ఓ ప్రతినిధి శివయ్య విసి ఆచార్య కె రాజారెడ్డి గారిని కలసి ఐ యస్ ఓ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ యస్వీయూ గత సంవత్సరం ఐ యస్ ఓ నంబర్‌ను పొందడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా మనకు అన్ని సౌకర్యాలు వున్నాయని ఐయస్ఓ బృందం నిర్ధారణ చేసి సర్టిఫికేట్ ఇవ్వడం ఆనందంగా వుందన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ విసి మార్గదర్శకత్వంలో హెచ్ ఓ యమ్ -ఇంటర్నేషనల్ సంస్థ యస్వీయూను రెండు రోజులు సందర్శించి, వివిధవిభాగాలను తమ ఆడిట్ తో అంచనా వేసి ఎన్విరాన్మెంట్ -గ్రీన్‌లో ఐ యస్ ఓ14001 సర్టిఫికేషన్,ఎడ్యుకేషన్ క్వాలిటీ మేనేజ్మెంట్‌లో ఐయస్ఓ :210001 సర్టిఫికేషన్ ,ఎనర్జీ సేవింగ్ లో ఐ యస్ ఓ 50001:గుర్తింపును ,ధ్రువీకరణ పత్రాలను అందజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిసిడీన్ ఆచార్య అప్పారావు,డా?నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరు రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ



విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు తిరుచానూరు రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ లో నిర్మాణంలో ఉన్న మొదటి, రెండవ ఫ్లాట్ ఫార్మ్ లను కలిపే అండర్ పాస్ లను పరిశీలించారు. అండర్ పాస్ లలో నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మొదటి ఫ్లాట్ ఫార్మ్ పై నిర్మిస్తున్న క్యాంటీన్ మరియు ఫ్లాట్ ఫార్మ్ షెల్టర్ లను కూడా పరిశీలించారు. నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి రైల్వే స్టేషన్ ను జనవరి నెలకంతా అందుబాటులోకి తీసుకు రావాలని రైల్వే అధికారులను కోరారు. ఈ రైల్వే స్టేషన్ అందుబాటులోకి వస్తే తిరుపతి ప్రధాన రైల్వే స్టేషన్ పై భారం తగ్గుతుందని తిరుమల విచ్చేసే యాత్రికులకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. అలాగే హీరో హెూండా షోరూమ్ వద్ద మరియు సిఆర్ఎస్ వద్ద నిర్మించ తలపెట్టిన రైల్వే అండర్ బ్రిడ్జిల టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కూడా వారిని కోరారు. ఈ తనిఖీలో ఎంపీ గురుమూర్తి గారితో కలిసి దక్షిణ మధ్య రైల్వే అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ మరియు వారి సిబ్బంది కలిసి పాల్గొన్నారు.

ఓం శక్తి ఆలయంలో నవరాత్రి సందర్భముగా ప్రత్యేక పుష్పాలంకరణ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గం నగరి పట్టణంలో వెలసి ఉన్న మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి ఆలయంలోనవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష పూజలు జరిగింది. గురువారం ఉదయం 7 గంటలకు అభిషేక అర్చనలు 9 గంటలకు కుంకుమార్చన 10 గంటలకు 1008 పుష్పాలార్చన మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు సహపంతి భోజనం, అన్నదానం కార్యక్ర మం ఏర్పాటు చేయడం జరిగింది 54 మంది పేద విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకములు ,పెన్సిల్లు, పెన్నులు ,జామెంట్రీ బాక్సులు, పంపిణీ కార్యక్రమం చేయడమైనది ఈ కార్యక్రమంలో ప్రముఖులు , వ్యాపారవేత్తలు, అమ్మవారి ఉభయదారులు, మాజీ వైస్ ఎంపీపీ పరశురాం హరి నాయుడు, హేమలత వినోద్ కుమార్ ,కౌన్సిలర్ బడా భాస్కర్, ఇంద్రయ్య , జి. ఎస్. సుబ్ర మణి,వెంకటేశులు ,ఎస్ ఎస్ టెక్స్ రామకృష్ణ , సత్య నారాయణ, మాధవి, ఆదిశివ ,మురుగా నందం,రమేష్‌బాబు.డయింగ్ రవి.జి.ఎన్.సి.మోహన్ రెడ్డి, వీకే ట్రేడర్స్, చిట్టి ,వెంకటేశ్వర్లు, మంజునాథకోటి,చంద్రబాబు, బాలాజీ రెడ్డి, మొదలగువారు తదితరులు పాల్గొన్నారు,

ఆర్డీవో నిశాంత్ రెడ్డిని కలిసి సన్మానించిన జి.చంగల్రాయలు

విశాలాంధ్ర - రేణిగుంట : తిరుపతి డివిజన్ నూతన ఆర్డీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన నిశాంత్ రెడ్డిని తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో గురువారం వీఆర్వో అసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్య క్షులు జి.చంగల్రాయలు కలిసి సన్మానించారు. జి.చంగల్రాయలు ఆధ్వర్యంలో డివిజన్ విఆర్వో లు అందరూ నిశాంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా జి. చంగల్రాయలు మాట్లాడుతూ వీఆర్వో అసోసియేషన్ కు ఆర్డీవో మరియు అధికా రులకు ఎటువంటి సమస్యలు ఉన్న, .ఆ సమస్యల పరిష్కారానికై ముందుండి నా సహాయ సహకా రాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. నాగరాజు, జిల్లా నాయకులు ప్రసాద్, భాస్కర్, సుమన్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

పేద అర్చక కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - వాకాడు : మండల పరిధిలోని వాలమేడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన పేద బ్రాహ్మణ మహిళ తిరువుత్తూరు రేణుకమ్మ ఉత్తర క్రియల నిమిత్తం శ్రీ సీతారామ కార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు ,శ్రీరామసేన అధ్యక్ష, కార్యదర్శులు హరీష్ రెడ్డి, శివకుమార్ చేతుల మీదుగా దాతలు వసంత రెడ్డి,బలరామిరెడ్డి ఫలసరు కులు,బియ్యం, కూరగాయలు,ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా దీవి అనంతబాబు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన దివంగతురాలు తిరువుత్తూరు రేణుకమ్మకు గతంలో కూడా సంస్థ తరపున ఆర్థిక సాయం అందించామని, వారు గతించిన తదువరి వారి ఉత్తర క్రియల కోసం దాతల దాతృత్వంతో వారి కుటుంబ సభ్యులకు తొమ్మిది వేల రూపాయల ఆర్థిక చేయూతను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అవధానం మురళి, వంట్రంగం మస్తాన్, ముత్తుకూరు మోహనరావు, శంకర గణేష్,సాయి లోకేష్ పాల్గొన్నారు.

బోడిరెడ్డిగారి పల్లెలో అపరిశుభ్రంగా ఉన్న మ్మురికి కాలువలు

విశాలాంధ్ర- చిన్నగొట్టిగల్లు : చిన్న గొట్టిగల్లు మండలం జంగా వాండ్ల పల్లి పంచాయతీ బోడి రెడ్డి గారి పల్లి నందు ,ఉన్న ఎంపీపీ స్కూల్ అంగన్వాడి చుట్టూ ప్రక్కల అపరిశుభ్రంగా ఉండడం వలన పిల్లలు , ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. .ఊరిలో మురికి కాలువలు మరియు ఊరు ఏ విధంగానూ అభివృద్ధి లేకుండా ఉంది. . బోడి రెడ్డి గారి పల్లి లో ఉన్న వారు అందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఊరికి స్కూలు ఆవరణం పరిశుభ్రంగా ఊరి మురికి కాలువలు శుభ్రంగా ఉంచవలసిందిగా ప్రజలు గ్రామ కార్యదర్శికి తెలుపుతున్నారు.

దళితుల ఇళ్లదారి కబ్జా

- రాజంపేట ఎమ్మెల్యే అరాచకాలపై దళిత సంఘాల ఆగ్రహం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: కడప అన్నమయ్య జిల్లా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి అరాచకాలతో దళితుల ఇళ్ళకు వెళ్ళే దారి కబ్జాకు గురైందని పలువురు దళిత సంఘాల నేతలు వాపోయారు. ఈ మేరకు తిరుపతి అంబేద్కర్ భవన సబ్ కమిటీ సభ్యులకు దళిత బాధిత కుటుంబాలు గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం తిరుపతి అంబేద్కర్ భవన్ లోనే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి తన అనుచరులు దళితుల ఇండ్లకు వెళ్లే దారిని కబ్జా చేయించి దౌర్జన్యంగా ప్రహరీ గోడ కట్టించారని మండిపడ్డారు. ఇది సమంజసమేనా? తక్షణమే యథావిధిగా దారిని ఏర్పాటు చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండలం రాయవరం గ్రామం మిట్టమీద పల్లెలో గ్రామకంఠం సర్వేనెంబర్ 1286లో పూర్వీకుల కాలం నుంచి ఆ గ్రామంలో నాలుగు దళిత కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. అదే గ్రామానికి చెందిన బద్రి వెంకటరమణ, బద్రి రమేష్ కుటుంబీకులు రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి అనుచరులుగా ఉండి రాజకీయ పలుకుబడి ఉపయోగించి, దళితులను సాంఘిక బహిష్కరణ చేయడానికి... పురాతన దారికి అడ్డంగా ప్రహరీ గోడ కట్టించి దళితులను వేదిస్తున్నారని ఆరోపించారు. దీనిపై దళితులు వెళ్లి అధికారులకు మొర పెట్టుకున్నా ఎలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పోలీస్, రెవిన్యూ అధికారులే దగ్గ రుండి ప్రహరీ గోడ కట్టించారని పేర్కొన్నారు. ఇదంతా స్థానిక ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి సహకారంతో ఎస్సై సమక్షంలో ప్రహరీ గోడను నిర్మించడం జరిగిందని ఆరోపించారు. దళిత కుటుంబాలకు దారి లేకుండా చేసి, అరాచకాలకు పాల్పడుతున్న మేడ మల్లికార్జున రెడ్డిపై వైసీపీ ప్రభుత్వ అధిష్టానం చర్యలు తీసుకొవాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దళిత కుటుంబాల దారి కబ్జా చేసిన వారిపై యస్.సి/యస్.టి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలని, మానవ హక్కుల కమిషన్ కేసును సుమోటోగా తీసుకొని తక్షణం రాజకీయ ప్రమేయం లేకుండా శిక్షించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే ఎమ్మెల్యే మేడా మల్లికార్జున ఆరాచకాలపై ఒక నిఘా కమిటీని ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు నీరుగట్టు నగేష్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, రాయవరం గ్రామ పెద్దలు మచ్చ వెంకట లక్ష్మీనారాయణ, (జనసేన సీనియర్ నాయకులు) అంబేద్కర్ భవన సబ్ కమిటీ సభ్యులు పున్నాక సురేష్, పాండ్రవేటి గిరి, కె.రాధాకృష్ణ, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్, ఆదివాసీ ప్రజా సమైక్య జాతీయ అధ్యక్షులు చిన్నింటి మనోహర్ నాయక్, బిసి జె.ఏ.సి. రాయలసీమ అధ్యక్షులు ఉత్తరాది విజయ్, దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.